విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఘనంగా జగ్జీవన్ రాం జయంతి

విశాలాంధ్ర-పెదపారు పూడి: దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వాడ,వాడల వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా శుక్రవారం నివాళులర్పించారు. యలమర్రు గ్రామంలో ఆయన చిత్రపటానికి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, టిడిపి బిజెపి జనసేన పార్టీల కూటమి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు తాడిశెట్టి నరేష్, బిజెపి నియోజకవర్గ అధ్యక్షుడు కొల్లూరి రమేష్ బాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

పెదపారుపూడి: మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని జువ్వనపూడి గ్రామంలో పామర్రు మాజీ శాసనసభ్యులు డివై దాస్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శుక్రవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వత్సవాయి: మండలంలోని దబ్బాకుపల్లి అంగన్వాడీ కేంద్రంలో జగ్జీవన్ రాం జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన దారిలో నడవడమే మనం ఇచ్చే ఘన నివాళి అని అంగన్వాడీ టీచర్లు రాణి మరియు చిట్టెమ్మ చిన్నారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు భారత దేశ తొలి ఉప (మాజీ) ప్రధానిజగజ్జీవనరామ్ జయంతి వేడుకలు..

కూచిపూడి: మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు మండలంలో శుక్రవారం నిర్వహించారు. మొవ్వ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్ర రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు, భట్ల పెనుమర్రులో మాజీ సర్పంచ్ కొడాలి దయాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ జే.జే. నగర్‌లోని జగ్జీవన రామ్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రసంగించారు. చినముత్తేవిలో గల విగ్రహాలకు ఆయన స్థానికపెద్దలతో కలిసి పూలమాలలు వేశారు. పామర్రు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి వర్ల కుమార్ రాజా జగజ్జీవన్ జయంతి స్మరణ యాత్రలో భాగంగా మండలంలోని గూడపాడు, మొవ్వ, కుంపటివానిగూడెం, పెదముత్తేవి, కోసూరు, కాజ, మంత్రి పాలెం, చినముత్తేవి, కూచిపూడిలలో జరిగిన జయంతి వేడుకలలో పాల్గొని విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేశారు.



గుడివాడ : మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి, ఉపాధ్యాయ తొలితరం నేత, ఎస్.టి.యు. మార్గదర్శి, మాజీ ఎం.ఎల్.సి. వీణా విజయ రామరాజు 24వ వర్ధంతిని ఎస్టియు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రారం స్థానిక ఏలూరురోడ్ లోని ఎస్.టి.యు. ప్రాంతీయ కార్యాలయంలో వారి చిత్రా పటాలకు ఎస్టియు నాయుకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.ఎన్.రాజశేఖర్, ఏ.ఎస్.వి.ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి.ఎన్.డి. ప్రసాద్, పూజేశ్వరరావు, కే.వి.సత్యనారాయణ, మండలాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకుని పామర్రు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిజేఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శుక్రవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: దేశంలో అణగారిన వర్గాల హక్కులు కోసం పోరాడిన వీరుడు, దళితుల ఆశాజ్యోతి డా,,బాబు జగజీవన్ రాం ని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.శ ుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో బాబు జగజీవన్ రావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజ, వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చల్లపల్లి: మాజీ ఉపప్రధాని డా. బాబూ జగ్గీవన్‌రాం జీవితం స్ఫూర్తిదాయకం అని చల్లపల్లి సీఐ సిహెచ్.నాగప్రసాద్ కొనియాడారు. రామానగరం దళితవాడ వద్ద జగజ్జీవన్రామ్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్చేశారు. చల్లపల్లి దళితవాడ వద్ద మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ సువర్ణరాజు, కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏలియా, కొల్లూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జగజ్జీవన్రామ్ చిత్రపటానికి తహసీల్దార్ బి.సుమతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వోలు పి. కిరణ్, ఓగిరాల నాగమల్లేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మంగళాపురంలో జరిగిన జగజ్జీవన్రామ్ జయంతి వేడుకల్లో ఎన్నారై గుంటుపల్లి నరేన్, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డవీర వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ నూకల వెంకటేశ్వరరావు, సొసైటీ ఛైర్పర్సన్ పేరం నాగిరెడ్డి, మాజీ డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, పరుచూరి కమలాకరరావు, రావెళ్ల విజయ్, కొల్లూరి సతీష్, దిరిశం వెంకట్రావ్, కొమ్మకూరి రాజశేఖర్, జుజ్జువరపు భాగ్యారావు తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు : పేద, బడుగు, బలహీన, దళిత బాంధవుడు బాబూ జగజ్జీవనరామ్ అని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానియేలు అన్నారు. మండలం లోని పునాదిపాడులో శుక్రవారం బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్ మన దేశం గర్వించదగ్గ వ్యక్తి అని, వారి సేవను కొనియాడారు. తొలుత బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఏ శ్రీనివాసమూర్తి,ఎంపీ శ్రీనివాస్, సీఎం దాసు, ఏ విజయకుమార్, పీ సురేష్‌బాబు, జే మోహనగాంధీ, జీ జయరాజ్, ఐ నాగేశ్వరరావు, ఎం ప్రభాకర్, వై శ్రీనివాస్, యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటరీ వ్యవస్థ వైసీపీకి గుదిబండ కానుందా..?

విశాలాంధ్రబ్యూరో-మచిలీపట్నం: ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది వాలంటీర్ల మీద వైసీపీకి ఉన్న ఆశలన్నీ అడియాసలయ్యే సూచనలు వస్తుండడంతో ఆ పార్టీ అగ్ర నేతలకు ఇప్పుడు పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయి నాయకులు గుర్తొస్తున్నారు. 2019 ఎన్నికల వరకు వాడుకొని అధికారంలోకి రాగానే వలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి, కార్యకర్తలను పక్కన పడవేసి అంతా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా జరుపుకున్న సీఎం ఇప్పుడు దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. వైసీపీ అగ్ర నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే కేడర్లకు ప్రాధాన్యత ఇస్తాం అన్నారంటే, వాలంటీర్ల కారణంగా పార్టీ క్యాడర్ ఎంత దూరంగా జరిగిందో అర్థం అవుతుంది. ప్రజలు ప్రతి విషయానికి వాలంటీర్లను సంప్రదించడంతో క్షేత్రస్థాయి నాయకులకు విలువ లేకుండా పోయింది. ఎవరి అజమాయిషి లేకపోవడం, గౌరవ వేతనం రూ.5వేలు చాలక పోవడంతో వాలంటీర్లు కొన్నిచోట్ల ప్రజలను పీడించినట్లు ఆరోపణలురావడం, దీనిపై ప్రభుత్వం స్పందించకపోవడం, వీరి అరాచకాలను పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో విమర్శించడంతో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో బహిర్గతం అయింది. ఒకటవ తారీఖున పెన్షన్ ఇచ్చిన తర్వాత మిగిలిన నెల అంతా వైసీపీ ప్రజారానికి పనిచేస్తున్నారని, పార్టీ ప్రచారానికి జగన్ ప్రజల సొమ్మును వాలంటీర్ల జీతాలుగా ఖర్చు పెడుతున్నాడని ప్రజలకు అర్థం అయిపోయింది. ఇంతకు ముందు వైసీపీకి అండగా నిలిచిన కార్యకర్తలు కేడర్లు తమ సొంత పనులలో నిమగ్నమై పార్టీకి దూరం అయిపోయారు. ఎన్నికల కమిషన్ వాలంటీర్లను పక్కన పెట్టడంతో నమ్ముకున్న వాలంటీర్లులేక, దూరమైన క్యాడర్ దగ్గరకురాక, నమ్ముకున్న సచివాలయ సిబ్బంది కూడా ప్రభుత్వానికి కొమ్ము కాసే పరిస్థితి లేకపోవడంతో (ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్న అధికారులను ఎలక్షన్ కమిషన్ ఎన్నికల విధుల నుండి పక్కన పెట్టడం మచిలీపట్నం 11వ డివిజన్లో దొంగ పట్టా ఇస్తున్న వీఆర్వోను సస్పెండ్ చేయడం), నేతలకు కార్యకర్తలను కేడర్ను ప్రసన్నం చేసుకోవడం తలకు మించిన భారం అవుతుంది. ఈ విధంగా వాలంటరీ వ్యవస్థ వైసిపి ప్రభుత్వానికి గుదిబండగా మారిందని చెప్పుకోవాలి.

సాగు, తాగునీరు సమస్య పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-బంటుమిల్లి : సముద్ర తీరప్రాంతమైన పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో ప్రజల ప్రధాన సమస్యలైనా తాగు, సాగునీరు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని మచిలీపట్టణం వైసిపి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్రావు, పెడన నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు. బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్లో నూతనంగా నిర్మించిన వైసీపీ కార్యాలయాన్ని శుక్రవారం కృష్ణాజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు ఉప్పాల హారికతో కలిసి ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం దర్గాలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలో దాదాపు 88 పంచాయతీలు ఉన్నాయన్నారు. వాటి పరిధిలోవున్న మంచినీటి చెరువులు అధ్వాన్నస్థితిలో ఉండటంతో నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నా రని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరిగినప్పుడు తెలుసుకున్నామన్నారు. నియోజకవర్గం సముద్రతీరప్రాంతం కావడంతో రైతులు వరి పంటలు తప్ప మరే ఇతర పంటలు పండించే ప్రత్యామ్నాయ మార్గాలు లేవన్నారు. ప్రస్తుతం వరి పంటను రెండు సార్లు పండించటానికి సాగునీరు అందక ఒక పంటకే రైతులు పరిమితమై ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తాగుసాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మరల అవే రోజులను ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పరిపాలనలో తీసుకువచ్చేందుకు కృషిచేస్తామన్నారు. రైతులకు రెండవ పంటకు నీటిని ఇప్పించే బాధ్యత మాది అని హామీనిచ్చారు. అనంతరం ప్రజాదీవెన యత్రలో భాగంగా బంటుమిల్లి గ్రామంలో ఇంటింటికివెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ,కృత్తివెన్ను ,గూడూరు ఎంపిపిలు వెలివెల చినబాబు ,కూనసని గరుడాప్రసాద్ ,సంగ మధుసూధనరావు ,జడ్పిటీసిలు మలిశెట్టి వెంకటరమణ ,మైలా రత్నకుమారి ,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు ,ఆర్టీసి రిజినల్ చైర్మన్ మహేష్ ,వైసిపి మండల పార్టీ అద్యక్షులు స్తనం మహేష్ ,మలిశెట్టి రాజబాబు ,కొప్పర్తి సుబ్బారావు ,మల్లేశ్వరం మర్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పాలడుగు బాబురావు ,కందుల నాగేశ్వరరావు ,వైసిపి కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి: హారిక

విశాలాంధ్ర-పెడన : బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని కృష్ణా జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అన్నారు . ఈ మేరకు శుక్రవారం పట్టణంలోవైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెడన నియోజవర్గ వైసిపి అభ్యర్థి ఉప్పాల రాము. మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింహాద్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా ఉప ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమైనదని పేర్కొన్నారు. ఉప్పాల రాము మాట్లాడుతూ 52 ఏళ్లపాటు పార్లమెంటును ఏలిన మహా అనుభవశీలి, వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య రైల్వే శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన సేవలు అనిర్వచనీయ మని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు బూరగడ్డ.రమేష్ నాయుడు, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బందారు ఆనంద ప్రసాద్, గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బందారు మల్లికార్జున రావు, కోడూరు శ్రీనివాసరావు, కోమట్ల అనిల్, మహేష్, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కలెక్టర్ బాలాజీ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్రబ్యూరో-మచిలీపట్నం: కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబును కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల నుండి తప్పించడంతో కృష్ణా జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన డీకే బాలాజీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మొదటగా కలెక్టర్ కు ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ భారతదేశంలో పార్లమెంట్ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో సజావుగా జరిగేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఐఏఎస్ ఆఫీసర్ గా తన మొదటి పోస్టింగ్ లో కృష్ణా జిల్లాలో ట్రైన్ కలెక్టర్గా తర్ఫీదు పొందానని, జిల్లాతో అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. మరలా ఇప్పుడు కృష్ణా జిల్లా కలెక్టర్ గా రావడం హోం కమింగ్ ఫీలింగ్ తెప్పిస్తుందని, ఇంతకుముందు ఇక్కడ పనిచేయడం వల్ల కృష్ణాజిల్లా భౌగోళిక పరిస్థితులు తనకు తెలుసునని, ఎన్నికల అధికారిగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు.

జిల్లాలో కూలుతున్న వికెట్లు..

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్: విధులలో అలసత్వం కారణంగా కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబును ఎన్నికల విధుల నుండి తొలగించిన విషయం మరువకముందే జిల్లాలో మరొక వికెట్ కూలింది. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ బాధ్యతల నుండి రిలీవ్ చేసి కమిషన రేట్లో రిపోర్ట్ చేయమని ఆర్డర్ రావడంతో ఎన్నికల ప్రక్షాళన వేగంగా నడుస్తున్నదని అర్థం అవుతుంది. విధులలో అలసత్వమే కారణమా? అవుననే అంటున్నాయి మీడియా వర్గాలు. సీఎం పామర్రు పర్యటనలో అలసత్వం వహించి విధులను నిర్లక్ష్యం చేసినందుకు మొదటి మెమో అందుకోగా, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రొసీడింగ్ ఫైల్ పోగొట్టి రెండోది అందుకుని, అక్కడితో ఆగక ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నామని చెప్పి వారి నుండి రిజిగ్నేషన్ లెటర్లు తీసుకోకుండా అధికార పార్టీకి కొమ్ము కాచి మూడవ మెమో అందుకున్న ఘనత ఈయనకు తప్ప మరి ఎవరికీ లేదేమో? క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే కిందిస్థాయి సిబ్బంది మీద పట్టు లేకపోవడం, దున్నపోతుపైవానపడినట్లు ఏ సమస్య అయినా తేలికగా తీసుకోవడం, దీనిని అలుసుగా తీసుకున్న ఔట్సోర్సింగ్ సిబ్బందిలో ఒకరు జర్నలిస్టుల ఫైలు చెత్త బుట్టలో పడవేసి సమాచారాన్ని బయటకు లీక్ చేశారని, దాని ఫలితంగా డిడి బలయ్యారని వార్తలు వస్తున్నాయి. దౌర్భాగ్యం ఏమోగానీ కృష్ణా జిల్లా కలెక్టరేట్లో తిష్ట వేసుకుపోయిన ఉద్యోగులు. మరి వారికి ట్రాన్స్ఫర్లు రావేమో? జిల్లాలో ఉండవలసిన ఉద్యోగ కలెక్టరేట్ ఉద్యోగులు ఎన్టీఆర్ జిల్లా నుండి ప్రతినిత్యం రాకపోకలు సాగించడం, వారి కొరకు ఒక బస్సు ఉదయం, సాయంత్రం కలెక్టరేట్ వరకు రావడం దీనిపై ఫిర్యాదులు వచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం, వెరసి జిల్లా అభివృద్ధి కుంటుపడటం. అధికార పార్టీ సూచనలు తప్ప ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా బుట్ట దాఖలా చేయడంవంటి అపఖ్యాతులు మూటగట్టుకున్న కృష్ణా జిల్లా కలెక్టరేట్ ప్రక్షాళన అవుతుందో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి.

విద్యుత్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గన్నవరం: గత కొంతకాలంగా గన్నవరం మండలం బీబీ గూడెం గ్రామంలో రామాలయం వీధిలో ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ వైర్ల సమస్య పై వైసీపీ నాయకులు తాటి శివరామకృష్ణ, బిసి నాయకులు గంప శ్రీనివాసరావు స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు విషయం తెలుపగా వారు సమస్యను పరిష్కరించారు.

విద్యావికాస్‌లో చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర -గుడివాడ : విద్యావికాస్ పాఠశాలలో బ్లూమ్స్‌లో యుకేజి పూర్తిచేసుకున్న చిన్నారులకు ప్రైమరీ తరగుతులకు స్వాగతం పలకుతు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక బైపాస్ రోడ్డులోని విద్యావికాస్ పాఠశాల ఆవరణలో యుకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు డైరెక్టర్లు ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావులు సర్టిఫికేట్లను అందజేశారు. అనతంరం ఘనంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇంగ్లీష్ లాంగ్వేజ్ హారిజన్స్ అనే ప్రోగ్రాము నిర్వహించి ,చిన్నారులను అభినందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

15నుంచి సముద్రంలో చేపలవేటనిషేధం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: సముద్ర జలాల్లో ఈ నెల 15 నుంచి జూన్ 14 తేదీ వరకూ చేపల వేటను నిషేధిస్తూ పశుసంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖలు బుధవారం ఉత్తర్వులు జారీ చేశాయని కృష్ణాజిల్లా మత్స్యశాఖాధికారిణి శివ సామ్రాజ్యం తెలిపారు. యాంత్రిక పడవలు, మేకనైజ్డ్, మోటారు బోట్ల ద్వారా జరిగే అన్ని రకాల చేపల వేటను 61 రోజుల పాటు నిషేధించారన్నారు. చేపలు,రొయ్యలనుసంరక్షించడం, వాటిసంతతిపెరుగుదలను ప్రోత్సహించడంద్వారామత్స్య సంపదనుపెంపొందించేందుకుఈ నిషేధం విధించారని, ఈ మేరకు మత్స్య కారులు సహకరించాలని కోరారు.

దివిసీమలో..

విశాలాంధ్ర-అవనిగడ్డ : బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను దివిసీమలో పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత కాంగ్రెస్ నేత, భారత ఉపప్రధాని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి, చిత్రపటాలకు ఘనంగా పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రావ్ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్‌బాబు తన కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. జనసేన, టిడిపి నేతలు 9 వ వార్డులో గల బాబు జగ్జీవన్ రావ్ , డా॥ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె శ్రీరామమూర్తి జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి దేశానికి ఆయన చేసి సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రావ్ రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగిన అరుదైన నేత అని 1908 ఏప్రిల్ 5 వ తేదిన భీహార్ రాష్ట్రంలోని ఛాంద్వా గ్రామంలో జన్మించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో జవహర్‌లాల్ నెహ్రూ మంత్రి వర్గంలో 1946 నుండి 1980 మధ్య కాలంలో కేంద్రంలోని అనేక కీలక పదవులను నిర్వహించారని, కేంద్ర ప్రభుత్వంలో భారత ఉపప్రధాని కమ్యూనికేషన్లు, రవాణా, రైల్వే, కార్మికశాఖ, ఉపాధి, పునరావాసం, వ్యవసాయం, సహకారం, రక్షణ, నీటి పారుదల, తదితర మంత్రిత్వ శాఖలను జగ్జీవన్ రావ్ 34 సంవత్సరాల పాటు పలు శాఖలను నిర్వహంచారన్నారు. జగ్జీవన్ రావ్ ఆనాటి హరిజనుల జీవన స్థితిగతుల వికాసం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ అన్నారు.

గుడివాడలో..

మాజీ ఉపప్రధాని బాబూ జగజీవన్‌రావ్ 116వ జయంతి వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గుడ్‌మెన్ పేటలోని జగజ్జీవన్‌రావ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు కంచర్ల సుధాకార్, దళిత నాయకులు పొంగులేటి జయరాజు, అత్తాటి సాల్మన్, గంధం సైమన్‌బాబు, వేల్పూల నాగబాబు, తాళ్ళూరి ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు బాలసాని కోటయ్య, అదంకి మాణిక్యలరావు, మద్దాలి ఇసాక్, పైడిముక్కల వంశీ, చోరగుడి సంశోన్, కొడాలి బాబు, అందకి కమల్, గుదురు సురేంద్ర, సంధ్య, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ఆధ్వర్యంలో...

స్థానిక 28వార్డులో నిర్వహించిన వై.కా.పా ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబూ జగజ్జీవనరావ్ 116జయంతి వేడుకలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పలువురు నాయకులతో కలసి కొడాలి నాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షా, కార్యదర్శులు రేమల్లి నీలాకాంత్(పసి),మమిళ్ళ ఏలిషా, ఎం.రాజేష్, వెంపటి సైమన్, బూసి ప్రకాష్, డా, కొర్నిపాటి గణపతి, కె.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో...

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని ప్రజావేదికలో బాబూ జగజ్జీవనరావ్ 116 జయంతిని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకులు కొడాలి రామరాజు, కంచర్ల సుధాకార్, దాసు శామ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల మార్గదర్శి జగ్జీవన్ రామ్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీ పట్నం: చిన్న వయసులోనే ఉప ప్రధాని పదవి అలంకరించి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు బాబు జగజ్జీవన్ రామ్ అని ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ కొనియాడారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి అత్యధిక కృషి చేశారని, కనీస వేతనాలు చట్టం, ప్రావిడెంట్ ఫండ్ చట్టాలు అమలు చేశారని, వీటివల్ల నేటికీ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నడిపి నెహ్రూ క్యాబినెట్లో చిన్నవయసులోనే దేశంలోమొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా, 1971 ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో రక్షణ మంత్రిగా పనిచేశారని, దేశంలో హరిత విప్లవం, వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఆయన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈడిఆర్ఓ కె చంద్రశేఖర రావు, జిల్లాఎస్సీ సంక్షేమసాధికారతఅధికారి షాహిద్ బాబు, కలెక్టరేట్ సూపర్డెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి మండలి విజయం తథ్యం

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ విజయం తథ్యం అని పలువురు పేర్కొన్నారు. జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో స్వగృహంలో మండలిని కలిసి దుసాలువా, పూలమాలలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను తప్పకుండా గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మణ, బిసి నాయ కులు లుక్కా శ్రీనివాసరావు, పంచాయితీ వార్డు సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, గుంటూరు వినయ్, దాసి దేవదర్శనం, ముల్లమూడి శ్రీనివాసరావు, గోవిందు, రాజబాబు, యలవర్తి ఆది, నాగాయలంక మండల రెడ్‌క్రాస్ చైర్మన్ భోగాధి శివ విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రాం జయంతి

విశాలాంధ్ర, మచిలీపట్నం: ఆదర్శవాదం, మానవతావాదం కలిగిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు తాడిపర్తి రామకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ తన తండ్రి నేర్పించిన ఆదర్శవాదం, సద్గు ణాలను అలవర్చు కొని, అనగారిన వర్గాల కోసం, వివక్షకు గురైన వారి న్యాయం కోసం అనేక పోరాటాలు చేసి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వారు అన్నారు. సిపిఐ నాయకులు మోదుమూడి రామా రావు, యర్రం శెట్టి శ్రీమన్నారాయణ, అల్లం శ్రీను, లక్ష్మి పాల్గొన్నారు.

యధావిధిగా మంచి నీరు సరఫరా

విశాలాంధ్ర-మచిలీపట్నం: కాలువలు వదిలిన వెంటనే ఎస్ ఎస్ ట్యాంక్ లోనికి త్వరితగతిన నీటిని పంపింగ్ చేయటానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపి రాజు తెలిపారు. సిబ్బందితో నీరు సరఫరా అయ్యే ప్రాంతాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైవస్ కెనాల్ నుండి ఎస్ ఎస్ ట్యాంక్ లోనికి నీటిని పంపింగ్ చేసిన వెంటనే రెండు రోజులకు ఒకసారి కాకుండా, గతంలో మాదిరిగానే రోజువిడిచి రోజు త్రాగునీటి నీ సరఫరా చేస్తామన్నారు. ఇప్పటికీ ఉన్న 475 హెచ్ పి పంపుసెట్లకు అదనముగా మరో 245 హెచ్ పి పంపుసెట్లను, వాటికి గాను 500 కె.వి.ఏ జనరేటర్ ను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. తాగునీటి సరఫరాలో సమస్యలు ఉన్నట్లయితే మచిలీపట్నం నగరపాలక సంస్థ పిర్యాదుల విభాగము చరవాణి నెం: 9849907989 కు లేదా ల్యాండ్ నెంబర్ 08672-227700 నెంబ రుకు ఉదయం గం.11.00 ల నుండి సాయంత్రం గం. 5.00 ల వరకు ఫోన్ ద్వారా గానీ, నగరపాలక సంస్థ ప్రజావాణి విభాగమునకు స్వయముగా వచ్చి పిర్యాదులు చేయవచ్చునని కమిషనర్ తెలిపారు.

మద్యం అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-పెడన : నియోజక వర్గంలో మద్యం అక్రమంగా తరలించిన విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తీసుకోవాలని పెడన నియోజకవర్గ ఎన్నికల అధికారి పి వెంకటరమణ అన్నారు శుక్రవారం ఆయన తాసిల్దార్ కార్యాలయంలోని తన చాంబర్లో ఎక్సైజ్ సూపర్ నిండెంట్ ఐలయ్య మచిలీపట్నం డి.ఎస్.పి ఇన్చార్జి రమేష్ బాబు లతో కలిసి పెడన నియోజకవర్గం లోని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో అక్రమ మద్యం తరలింపు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఏ వి ఆర్ ఓ పెడన తాసిల్దార్ కే రాంబాబు పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ 4 మండలాలకు చెందిన ఎస్ఐలు పాల్గొన్నారు.

ముస్లిం శ్మశానవాటిక అభివృద్ధికి శంకుస్థాపన

విశాలాంధ్ర - చల్లపల్లి: స్థానిక నారాయణరావు నగర్ కాలనీలో ముస్లిం స్మశాన వాటిక (ఖబరస్థాన్) అభివృద్ధికి దాతలు సహకరించాలని కమిటీ పెద్దలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం కాలనీలోని చిల్లలవాగు పక్కన ఉన్న 80 సెంట్ల స్మశాన వాటిక స్థలానికి ప్రహరీగోడ నిర్మాణ పనులకు ఖురాన్ గురువులచే శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ, ప్రహరీ నిర్మాణం, వజూ ఖానా, విద్యుత్ సదుపాయం, మోటార్ ఏర్పాటు, జనాజా నమాజు కోసం షెడ్డు, సిమెంటు రోడ్డు, కాలనీ నుంచీ స్మశాన వాటిక వరకూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. కమిటీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబూ సయ్యద్ షరీఫ్, కార్యదరిశ సయ్యద్ మతీన్. ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షకార్యదర్శులుగా రామకృష్ణ ఈశ్వరరావు

విశాలాంధ్ర-మచిలీపట్నం: మచిపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం శుక్రవారం స్థానిక మోదుమూడి శ్రీహరి రావు భవనంలో తాడిపర్తి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఇప్పటివరకు పనిచేసి అనారోగ్యంతో మృతి చెందిన కరపాటి సత్యనారాయణ యూనియన్‌కు చేసిన సేవలను కొనియాడారు. ఆయన లేని లోటు కార్మిక ఉద్యమానికి తీరని నష్టం అని ఆశయ సాధన కోసం మున్సిపల్ యూనియన్ని నిర్మణాత్మకంగా పట్టుదలతో కృషి చేయాలని తీర్మానించారు. అనంతరం తాడిపర్తి రామకృష్ణ అధ్యక్షునిగా, యర్రం శెట్టి ఈశ్వరరావు కార్యదర్శిగా ఎన్నుకోవడంతో పాటు 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

పాస్‌పోర్ట్ పోయినది

కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామ కాపురస్తులయిన మోకా నాగరాజు, S/o.నాగేశ్వరరావు అను నా పాస్‌పోర్ట్ నెం. K5496640 కానూరు నుండి పోరంకి ఇల్లు మారుతున్న సమయంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

8500546488

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్ జిల్లా బీసీ సెల్ నాయకులు కందిమల్ల హనుమంతరావు మాజీ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ మాజీ తిరుపతమ్మ అమ్మవారి ట్రస్ట్ బోర్డు నెంబర్ చల్లా గోపాలరావు బీసీ సెల్ నాయకులు పెనుగొండ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఆధ్వర్యంలో : పెనుగంచిప్రోలు అంగన్వాడీ కేంద్రం లో అనిగండ్ల పాడు గ్రామఅంగన్వాడీ కేంద్రం లో చిల్లకల్లు ప్రాజెక్టు సి డి పి ఓ ఆదేశాలు మేర సూపర్ వైజర్ ఉషా రాణి ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాన్ని బాబు జగిజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్. ఆయాలు. పిల్లలు. తల్లులు.పాల్గొన్నారు.

కంచికచర్ల: శాఖా గ్రంథాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రేడ్ 2 గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ మాస్టర్ ఎమ్.కనకారావు,బి.డి.సి నిర్వహకుడు ఆవుల పెరయ్య,గ్రంథాలయ పాఠకులు, కార్మికులు నివాళులర్పించారు.

విస్సన్నపేట టౌన్: మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్‌రాం జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి కొండా రాజ్‌కుమార్, సభ్యులు పల్లిపాం లక్ష్మయ్య, గొర్రె లాజరస్, వి.నాగరాజు, పులపాక బాబు, లాము కొండలరావు, ఆదుమిల్లి మల్లయ్యస్వామి, మేకల జ్ఞానరత్నం, జెటి.రాజేంద్రప్రసాద్, జి.వెంకటస్వామి, బి.మహేశ్వరరావు, పిల్లి రాజేష్, కె.ముఖర్జీ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఎస్సీవాడ నుంచి యువత పెద్దసంఖ్యలో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి, జగజ్జీవన్‌రాం విగ్రహం వద్ద నివాళులర్పించారు.

నందిగామ: భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాలుగోన్న నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ. రవీంద్ర రావు, నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నందిగామ తహసిల్దార్ వై సరస్వతి, రెవెన్యూ డివిజన్ అధికారి సిబ్బంది తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ (క్రైమ్): బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నగర పోలీస్ కమిషనరేట్ ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ కాంతి రాణా ఆదేశాల మేరకు అడ్మిన్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు, ఎస్బీ ఏడీసీపీ కనకరాజులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వ కేబినెట్‌లో సుదీర్ఘకాలంగా మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలు అందించారన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ (వన్‌టౌన్): సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియ హైస్కూల్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఫైన్ ఆర్ట్స్, సెయింట్ థామస్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ అవరణలో జయంతి వేడుకలు జరిగాయి.జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి స్కూల్ ప్రిన్సిపాల్, క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రాజు డేవిడ్ పూలమాలలు వేసి నివాళుర్పించారు. జగ్జీవన్‌రామ్ జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి, బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. వారు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పి.రమేష్, దుర్గాప్రసాద్, స్కూల్ ఇన్‌ఛార్జ్ చొప్పర రజనీకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ముస్లిం సోదర సోదరీమణులకు పర్వదినమైన రంజాన్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఇఫ్తార్ విందు నిర్వహించారు. జనాబ్ అల్తాఫ్ రజా హాజరై నమాజ్ నిర్వహించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల వారి వృత్తిలో దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. జర్నలిస్టులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ సిఐ ఈయన వెంకట్ నారాయణ ఎం వెంకటనారాయణ గవర్న పేట సిఐ డి .వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు సీనియర్ జర్నలిస్టు ఎస్కే బాబు ,సామ్నా రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రమణా రెడ్డి,ఏపీడబ్ల్యూజే విజయవాడ యూనిటీ అధ్యక్షులు చావా రవి విజయవాడ ప్రెస్ క్లబ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి నాగరాజు, కోశాధికారి ఎండి హుస్సేన్ ,సామ్నా విజయవాడ అధ్యక్షులు ఎంవి సుబ్బారావు ,యూనియన్ కార్య వర్గ సభ్యులు జీవన్ కుమార్, డి శ్రీనివాస్, భద్రం, ఎన్ సుధాకర్ రెడ్డి ,ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్టు సిల్వెస్టర్, ఎస్.కె నాగూర్ మస్తాన్ తదితరులు హాజరయ్యారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా ఈసీసీఈ డే

విశాలాంధ్ర-విజయవాడ: ఎర్లీ చైల్డ్‌వుడ్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ) దినోత్సవాన్ని, భారత మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతిని చిట్టినగర్ కేఎల్‌రావు నగర్‌లోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల 5వ తేదీన చిన్నారుల తల్లులందరిని ఆహ్వానించి వారి పిల్లలు చేసిన ఆటపాటలు, ప్రాజెక్టులన్నీ తల్లుల ముందు ప్రదర్శించటం జరుగుతుంది. పూర్వ బాల్య దశ సంరక్షణ ప్రాథమిక విద్య గురించి వివిధ రకాల ఆటలు కథలు గురించి ప్రీస్కూలు పిల్లల తల్లులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు, తల్లులకు జగ్గజ్జీవన్‌రామ్ గొప్పతనం వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుధారాణి ఏరియాలోని తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు వై. సౌజన్య, ఎస్.ఆల్ఫన్స్, బి.విజయకుమారి, జి. పద్మావతి, ఆర్.హెలెన్, అంగన్వాడీ హెల్పర్స్ జ్యోతి, గిరీషా, ప్రసన్న, బేబిరాణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పిలిస్తే పలికే కమ్యూనిస్టులను గెలిపించాలి

- రాజకీయాన్ని వ్యాపారం చేసిన సంపన్నులకు బుద్ధి చెప్పాలి
- సీపీఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలికే కమ్యూనిస్టులకు ఓటు వేసి గెలిపించాలని ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు కోరారు. శుక్రవారం ఉదయం 49,50 డివిజన్‌లలో, సాయంత్రం విద్యాధరపురం కుమ్మరి పాలెం సెంటర్లో ప్రచార యాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరా టాలు సాగిస్తున్న తమకు ఓటు వేయాలని, తద్వారా చట్ట సభల్లో సమాన్యుల గొంతు వినిపించేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 'నీతివంతమైన రాజకీయాలు నమ్ముకున్న ఇండియా కూటమి ఒకవైపు.. రాజకీయాలను అమ్ముకోవడం, రాజకీయాలను వ్యాపారం చేయడం.. వ్యాపారంతోటి అధికారం పొందాలనే సంపన్నులు మరోవైపు పోటీ పడుతున్నారన్నారు. ఈ తరుణంలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి స్థానికంగా పిలిస్తే పలికే కమ్యూనిస్టులకు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని జి.కోటేశ్వరరావు అన్నారు. తొలుత దివంగత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జి.కోటేశ్వరరావు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, సీపీఎం కార్పొరేటర్ బోయ సత్తి బాబు,మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, నగరపార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివరావు, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు కేవీ.భాస్కరరావు, డీవీ.రమణబాబు, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, శింగరాజు సాంబశివరావు, మహిళా నాయకులు ఓర్సు భారతీ, బంక ఝన్సీ, యువజన సమైక్య నాయకులు లంకా గోవిందరాజులు, లంకే సాయి, 49,50 డివిజన్ల కార్యదర్శులు బోరా రామకృష్ణ, పార్టీ నగర, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ సీటు జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తా: ఆసీఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేవుడి దయ.. స్థానిక ప్రజల అండతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గెలిసి ఈ సీటును సీఎం జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తానని వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ చెప్పారు. స్థానిక గట్టు వెనుక ఊర్మిళానగర్ ప్రాంతంలో శుక్రవారం ఆసిఫ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ రాజకీయ స్వార్థం కోసం వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, కొండ ప్రాంత ప్రజలను టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ గత 58 నెలలుగా వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు తమ గడప వద్దే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు వలంటీర్ల సేవలను దూరం చేయడం ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే దురుద్దేశంతో ఎల్లో కూటమి కుట్రలు చేసి పింఛనుదారులను రోడ్డుపాలు చేసిందన్నారు. సకాలంలో వారికి పింఛన్లు అందకుండా తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందన్నారు. తమకు ఎవరు మంచి చేస్తున్నారు... ఎవరు ఇబ్బంది పెడుతున్నారు.. ఎవరు తమ ఆత్మగౌరవానికి విలువ ఇస్తున్నారు.. ఎవరు దెబ్బతీస్తున్నారు.. అనే విషయాలు ప్రజలకు తెలుసని, కచ్చితంగా రానున్న ఎన్నికల్లో కూటమి నేతలకు తగిన బుద్ధి చెబుతారన్నారు. విజయవాడ పశ్చిమ నియో జకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎట్టి పరిస్థి తుల్లోనూ ఎన్నికల సమయంలో డబ్బు మూటలతో వచ్చే పగటి వేషగాళ్లు, పెత్తందారులను అంగీకరించబోరని స్పష్టంచేశారు. ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని, అర్హులందరికీ ఇళ్ల పట్టాలు, జగనన్న ఇళ్లు, టిడ్కో ఇళ్లు ఇచ్చామని వివరించారు. ఎన్నికల కోడ్ కారణంగా కొందరికి టిడ్కో ఇళ్ల కేటాయింపు పత్రాలు ఇవ్వలేకపోయామని, జూన్‌లో జగనన్న ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేస్తామని చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న స్థానికుడునైనా తనకు ఒక్కసారి అవకాశం కల్పించి గెలి పించాలని కోరారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ కోటిరెడ్డి, వైసీపీ నాయ కులు బెవర నాగేశ్వరరావు, కరీం ఖాన్, ఎస్వీ రెడ్డి, మాదాల తిరుపతి రావు, సూరసాని రామిరెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి, పద్మ, రత్నకుమారి, నర్సారెడ్డి, డి. ఆంజనేయరెడ్డి, బట్టిపాటి శివ, మద్దు లక్ష్మీ పాల్గొన్నారు.

జగన్‌తోనే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలకు ఆత్మగౌరవం

విశాలాంధ్ర- కంచికచర్ల: పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో స్థానిక ప్రజలు, మహిళలతో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను చంద్ర బాబు అణచివేస్తే ముఖ్యమంత్రి వై.యస్ జగన్‌మోహన్ రెడ్డి వారి చేయి పట్టుకుని అభివృద్ధి వైపు నడిపించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలు కేవలం చంద్రబాబు నాయుడు ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తాడు తప్ప వారికి మేలు చేసేందుకు ఆలోచన చేయడు.మీ ఇంటికి మేలు జరిగిందంటేనే నాకు ఓటేయండి.లేదంటే వద్దు అని ధైర్యంగా చెప్పిన నాయకుడు సీఎం జగన్ చంద్రబాబు నాయుడుకు ఇలా చెప్పే ధైర్యం, దమ్ము ఉందా చంద్రబాబు కారణంగానే ఇవాళ వృద్ధులు పింఛన్ కోసం ఎండలో నిలబడాల్సి వచ్చిందని వాలంటీర్లపై నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించింది తెలుగుదేశం పార్టీనే చంద్రబాబు అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థ, సంక్షేమ పథకాలు రద్దయిపోతాయి. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే కులాల మధ్య సమతుల్యం దెబ్బతింటుందటాడు.ఎ స్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా? అని చంద్రబాబు అవమానించాడు.ఇన్ని కుట్రలు చేసి కూడా చంద్రబాబు ఇంకా బరితెగించి రాజకీయాల్లో ఉన్నారు. అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత, ఎంపీటీసీ నన్నపనేని నరసింహారావు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కాలవ వెంకటేశ్వరరావు,స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ తప్పనిసరిగా రిటర్న్ దాఖలు చేయాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: పెన్షనర్స్ అందరూ తప్పనిసరిగా ఇన్ కం టాక్స్ రిటర్న్లు దాఖలు చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం కంచికచర్ల యూనిట్ అధ్యక్షులు సానె రామ్మోహన్ రావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కంచికచర్ల లోని పెన్షనర్స్ సేవా భవన్ నందు కంచికచర్ల యూనిట్ అధ్యక్షు లు సానె రామ్మోహన్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రామ్మోహన్రావు మాట్లాడుతూ ఇన్ కం టాక్స్ పరిధిలోనికి వచ్చిన ప్రభుత్వ పెన్షనర్స్ అందరూ,రూ 3 లక్షల 50 వేల రూపాయల ఆదాయం ఉన్న ప్రభుత్వ పెన్షనర్స్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి తప్పకుండా ఇన్ కం టాక్స్ రిటర్న్లు దాఖలు చేయా లన్నారు. గతంలో ఈవిధంగా రిటర్న్ దాఖలు చేయని పెన్షనర్స్ కు ఇన్ కం టాక్స్ డిపార్ట్ మెంటు నుండి నోటీసులు వచ్చాయని, వారు అందులకు భారీ పెనాల్టీతో రిటర్న్ దాఖలు చేశారని చెప్పారు. పెన్షనర్స్ అటువంటి పొరపాట్లు చేయవద్దని, ఏదైన సమస్య తలెత్తితే సంఘాన్ని సంప్ర దించాలని కోరారు. ఈ సమావేశంలో మాక్సివిజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విజయవాడ వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు చేసి నలుగురికి కాటరాక్టు ఆపరేషన్ కు ఎంపిక చేశారు.సమావేశం నందు సంఘ కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు,ట్రెజరర్ చలసాని నాగేశ్వరరావు,తాడపనేని లక్ష్మణరావు, ఆదిరాజు శ్రీరామచంద్ర మూర్తి,పి అర్లప్ప పెన్షనర్స్ పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు ఆర్‌ఆర్‌ప్యాకేజీ అమలు చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : పోలవరం ప్రాజెక్టు కింద 1925 అడవి సంరక్షణ చట్ట ప్రకారం నిర్వాసితులైన గిరిజన అందరికీ ఆర్‌ఆర్‌ప్యాకేజీ అమలు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్,(ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్) భీమిరెడ్డి పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కింద 44,503 హెక్టార్ల భూమి ఏపిలో ముంపుకు గురవుతుందని, ఇందులో 3,887 హెక్టార్ల అడవి భూమి ముంపుకు గురిఅవ్వటం వలన 232 గ్రామాలు 1,70,000 గిరిజన కుటుంబాలు, గిరిజనేతర కుటుంబాలు నిర్వాసితులు అవుతున్నారన్నారు.ఈ రిజర్వాయర్ వైశాల్యం మొత్తం 527 చదరపు మైళ్ళని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణం కోసం మిగతా ప్రాంత నీటిపారుదల సౌకర్యం కోసం చేపట్టారని ఇందులో 1925 అడవి సంరక్షణ చట్ట ప్రకారం నిర్వాసితులైన గిరిజన అందరికీ ఆర్‌ఆర్‌ప్యాకేజీ (రిహాబిలేషన్ అండ్ రీ సెటిల్మెంట్) ప్రకారం భూమి కింద భూమి, ఇంటి కింద ఇల్లు కట్టించవలసిందిగా, గిరిజన తరపున డిమాండ్ చేస్తున్నా అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల తరఫున, గిరిజనుల హక్కుల సాధించడం కోసం వచ్చే ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్‌కు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నా అన్నారు.

అక్రమ తవ్వకాలు అడ్డుకోవడంలో విఫలమైన వారిపై చర్యలేవి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఎన్‌టిఆర్ జిల్లా కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమ తవ్వకాలు అడ్డు కోవాలని గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన అదేశాలను పట్టించుకొని విజయవాడ సి.పి., ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్,మైన్స్ డైరెక్టర్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సెక్రటరీలపై తక్షణం చర్యలు తీసుకోవాలని సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు తెలిపారు.శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ జిల్లా కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో వేల కోట్ల రూపాయలు అక్రమ మైనింగ్ జరుగుతున్న విషయం అందరికీ విదితమే.దానిపై ఢిల్లీ బెంచ్ జాయింట్ కమిటీని ఏర్పాటు చేసి మార్చిలో విచారణ జరపగా వందలకోట్ల అక్రమ మైనింగ్ జరిగినదని నిర్ధారించి ఎన్‌జిటి కి నివేదిక ఇవ్వటం జరిగిందన్నారు. దానిపై స్పందించిన ఎన్జటి ప్రిన్సిపల్ బెంచ్ ఢిల్లీ వారు కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో అక్రమ మైనింగ్ను నిరోధించాలంటూ సిపి విజయవాడ కలెక్టర్, ఎన్.టి.ఆర్ జిల్లా వారికి, డైరెక్టర్, మైన్స్ అండ్ జియాలజీ ఏపి వారికి, మెంబర్ సెక్రటరీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారికి ఆదేశాలు జారీ చేయటం జరిగినది, దీనిపై గతంలో ఏంపి కేశినేని నాని దృష్టికి తీసుకువెళ్ళామని అప్పుడు స్పందించని ఆయన వైసిపిలోకి రాగానే ఒక వ్యక్తిని టార్గెట్ చేస్తూ అక్రమ మైనింగ్ అంటూ వాఖ్యలు చేయటాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. వైసిపి వాళ్ళ ఎన్నికల్లో గెలవటానికి అక్రమమైనింగ్ ద్వారా వచ్చే కోట్లాది రూపాయిలు దోచుకుంటున్నారని దీనిపై తాము ఆ ప్రాంతాల్లో పర్యటించి వారి అవినీతిని ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర బాబు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి మా టీమ్ కొత్తూరు తాడేపల్లి లో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై పనిచేసిందన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా లో 5 వేల కోట్లు అక్తమ మైనింగ్ జరిగింది ఆ డబ్బుతో ఓట్లను కొనాలని చూస్తున్నారన్నారు. గద్దె శ్రీకాంత్ షిండే,ఎన్.రాజేష్,పాలేటి శ్రావణ్‌కుమార్,యర్రం సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

వీఎంసీలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్‌లు మహేష్, కేవీ.సత్యవతి బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ రాజ్యాంగ సభలో సభ్యుడిగా అయిన ఆయన పాత్ర ఎనలేనిదని, ఆయన దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారని, సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారని గుర్తు చేశారు. ఆయన నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, ఆయన చూపిన సంస్కరణ మార్గాలనూ స్మరించుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకు వెళ్లటమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వీఎంసీ మేనేజర్, శ్రీనివాస్, కార్పొరేషన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబూజీ జీవితం అందరికీ ఆదర్శనీయం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మాజీ దేశ ప్రధాని, సమతావాది బాబూ జగజీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయమని, ఆయన జీవితాన్ని ప్రేరణగా తీసుకుని ప్రతిభతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హర్షవర్ధన్ అన్నారు. బాబూ జగజీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా స్థానిక లెనిన్ సెంటర్‌లోని డా.బీఆర్ అంబేద్కర్-బాబు జగజీవన్‌రామ్ భవన్‌లో సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్ విజయకృష్ణన్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ సెక్రటరీ డా.మహేష్‌కుమార్, ఏపీఎస్‌సీఏఫ్‌సీ లిమిటెడ్ ఎండీ చినరాయుడు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జేసీ డా.సంపత్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక, వ్యవసాయం, ఆహారం, ఉపాధి, పునరావాసం శాఖలకు మంత్రిగా, ఉప ప్రధానిగా బాబూజీ 3ఏళ్లకుపైగా సేవలు అందించారన్నారు. పేదరికం నుంచి బయటపడాలంటే అందుకు ఏకైక మార్గం విద్యేనన్నారు. ఎంత ఎదిగినా ఒదిగే ఉండాలని, పేదల కష్టాలను అర్థం చేసుకుని వారి సంక్షేమానాకి కృషి చేశారన్నారు. పది మందికి ఆదర్శంగా ఉండేలా ఎదగాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆయన నిర్వహించినా సమర్థవంతంగా నిర్వహించటంతో పాటు వాటికి వన్నెతీసుకువచ్చారన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి ప్రతి ఒక్కరూ గుర్తు ంచుకోవాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా అధికారి విజయభారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలోని సమాచార పౌర సంబంధాల శాఖ మీడియా సెంటర్లో శుక్రవారం జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, ఎన్నికల ప్రణాళిక తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన ప్రకటించే ఎన్నికల నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ మే 13న నిర్వహించే పోలింగ్, జూన్ 4న నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియలకు నిర్దిష్ట ప్రణాళికతో ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని నియమావళిని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా పర్యవేక్షిస్తూ జిల్లాలో మార్చి 16వ తేదీ నుండి నేటి వరకు 6 కోట్ల 25 లక్షల విలువైన క్యాష్ ,లిక్కర్,డ్రగ్స్, గోల్డ్ , ఇతర విలువైన వస్తువులను సీజ్ చేయటం జరిగింది అన్నారు. 4,300 లీటర్ల లిక్కర్ సీజ్ చేశామన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై 867 ఫిర్యాదులను స్వీకరించి 837 కు పైగా ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. సి విజిల్ ద్వారా నమోదైన 346 ఫిర్యాదులు వంద నిమిషాలలో పరిష్కరించవలసి ఉండగా వాటిని సగటున 52 నిమిషాల లోపే పరిష్కరించామన్నారు. ఈనెల 17వ తేదీ వరకు ప్రచారానికి అయ్యే ఖర్చును పార్టీలకు, 18వ తేదీ నుండి జూన్ 4 వరకు పోటీలోని అభ్యర్థులకు వ్యయ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 14వ తేదీ వరకు ఫారం 6 కు సంబంధించిన చేర్పులకు అనుమతి ఉందన్నారు. జిల్లాలో సుమారు 840 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించడం జరిగిందని ఆయా పోలింగ్ స్టేషన్ లొకేషన్లలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్ల పరిశీలన ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ట్రాన్స్ పోర్టేషన్ ప్లాన్ లో భాగంగా పోలింగ్ అధికారులు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామని దీనిలో భాగంగా ప్రతి ఐదు పోలింగ్ స్టేషన్లకు 50 సీట్ల సామర్థ్యం గల బస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నామినేషన్ ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. పీఓలు, ఏపీవోలకు పోలింగ్ నిర్వహణపై ఈ నెల 13, 14 తేదీలలో మొదటి దశ , 29వ తేదీన రెండవ దశ శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. పోలింగ్ నిర్వహణకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి పాట్లు అవసరానికి మించి అదనంగా 120 శాతానికి పైగా సిద్ధం చేసుకున్నామన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఏడీఆర్ఎం శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజనల్ అదనపు రైల్వే మేనేజర్ గా (ఆపరేషన్స్)శ్రీనివాసరావు కొండా (ఐ.ఆర్.ఎస్.ఈ.ఈ) శుక్రవారం డివిజనల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన రైల్వే సర్వీస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐ.ఆర్.ఎస్.ఈ.ఈ) 2003 బ్యాచ్‌కి చెందినవారు.ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే లో సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు.2003 లో ఎన్.ఐ.టి, వరంగల్ నుండి ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులు,ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్,బెంగళూరు నుండి సిగ్నల్ ప్రాసెసింగ్‌లో మాస్టర్స్ ఆఫ్ ఇంజనీరింగ్ డిగ్రీని కూడా పూర్తి చేశారు.ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా కూడా పొందారు.భారతీయ రైల్వేలో అసిస్టెంట్‌గా తన వృత్తిని ప్రారంభించారు. తూర్పు రైల్వేలోని కంచరపర రైల్వే వర్క్ షాప్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీర్.తన పదవీకాలంలో భారతీయ రైల్వేలో అనేక కీలక పదవులు నిర్వహించారు.ముఖ్యంగా లింగంపల్లి-వాడి రైల్వేలైన్ విద్యుదీకరణ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించారు.అత్యుత్తమ పనితీరుకు గతంలో జనరల్ మేనేజర్ అవార్డును అందుకున్నారు.బాధ్యతలు తీసుకున్న అనంతరం డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నూతన ఏడిఆర్ఎం ను పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రస్తుతం ఇక్కడ ఏడిఆర్‌గా విధులు ఎం. శ్రీకాంత్ ను రైల్ వీల్ ఫ్యాక్టరీ(యెలహంక)బెంగళూరుకు బదిలీ చేశారు.

నగరాల సంఘ పెద్దల స్వాగతం ఆదరణీయం

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): విజయవాడ నగరాల సంఘ పెద్దలు స్వాగతించటం ఆదరణీయమని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.సుజనా చౌదరి అన్నారు. బిజేపీ, టీడీపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై సుజనా చౌదరి ఎన్నికల ప్రచారంలో భాగంగా చిట్టినగర్ లోని శ్రీ గరుడాచల వేంకటేశ్వరస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయాలను సందర్శించారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దల సమక్షంలో వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతామని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అందరినీ కలుపు కెళ్తామని తెలిపారు. ముందుగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మరుపిళ్ళ హనుమంతరావు మాట్లాడుతూ అభివృద్ధికాంక్షుడు, మృదుస్వభావి పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి అమ్మవారి ఆశీస్సులు పొందటం అదృష్టమన్నారు. విజయం సాధించి నగరాభివృద్ధి తోపాటు, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపల్లి అప్పారావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, పిళ్ళా శ్రీనివాసరావు, మరుపిళ్ల తిరుమలేశు, పి ధర్మరావు, నాయకులు అడ్డూరి శ్రీరామ్, భోగవల్లి శ్రీధర్, బి శివకుమార్ పట్నాయక్, జి రవికృష్ణ, ఎం ఎస్ బేగ్, ఎన్ భాను ప్రకాష్, ఉప్పాడి రాము, తదితరులు పాల్గొన్నారు.

6న ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో కంటి వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ: తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమించే జన్యుపరమైన వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ఈడీ) పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ సమీర నాయక్ తెలిపారు. విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ లో శనివారం ఒక ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. దీంతోపాటు ఎల్వీపీఈ ఐ ఆధ్వర్యంలో అవగాహన ప్రచార కార్యక్రమం ఉంటుందన్నారు. వంశ పారంపర్యంగా వచ్చే ఈ కంటి వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్ ఆప్టిక్ నరాల వంటి వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయనీ, ఇది దృష్టి లోపానికి దారి తీస్తుందన్నారు. ఇటువంటి కేసులలో పిల్లలు కార్నియల్ మచ్చలు, పుట్టుకతో కంటిశుక్లం, గ్లాకోమా రెటినిటిస్ పిగ్మెంటోసా వంటి వ్యాధి లక్షణాలుతో పుడతారన్నారు. అలాటి వారిని గుర్తించి ముందస్తుగా చికిత్స అందిం చాలనీ, నిర్లక్ష్యం చేస్తే వదిలేస్తే, అవి వారి జీవన విధానానికి విఘాతం కలిగించవచ్చును, అంధత్వానికి కూడ దారితీయవచ్చునన్నారు. వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ఈడీ) తీవ్రతను, వృద్ధిని నరిచేయవచ్చును, ఇందుకోసం ముందస్తుగా గుర్తించడం, చికిత్స అందించటం కీలకం అన్నారు. కంటి వ్యాధి అంచనా వేయుటకు వారి కంటి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకోవడానికి వంశపారంపర్య కంటి వ్యాధులు ఉన్న కుటుంబ సభ్యులకు జన్యుపర సూచనలు అందించ వచ్చుననీ, తద్వారా భవిష్యత్తులో జరిగే గర్భాల ద్వారా ఈ వ్యాధి వచ్చే ప్రమాదం గురించి తల్లిదండ్రులు అవగాహన పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.

ప్రకటన

మా క్లయింట్లున్నూ కోదాడ వాస్తవ్యులైన చిన్ని వెంకటేశ్వర స్వామి గారి కుమారుడైన సురేష్ కుమార్ మరియు చిన్ని సురేష్ కుమార్ గారి భార్యయున్ను జల్లారి శ్రీనివాస్‌గారి కుమార్తెయున్నుయైన సాహిత్య శ్రీవల్లి ఆలేఖ్య గార్ల సంజాయిషీ పొంది అందరికి తెలియజేయునది. కృష్ణాజిల్లా వీరులపాడు మండలం అల్లూరు వాస్తవ్యులైన (1) మనికం (2) లీనమ్మ (3) కామా సుధాకర్ గార్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తల్లపురెడ్డి బ్రహ్మారెడ్డి గారి కుమారులు రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస రెడ్డి గారల నుండి క్రయము పొంది వారితో ది. 25-08-2003వ తేదిన విక్రయ దస్తావేజును వ్రాయించుకుని దానిని కంచికచర్ల సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1622/2003 నెంబరు దస్తావేజుగా రిజిష్టరు చేయించుకుని అతదాది షెడ్యూలు ఆస్తిని తమ యొక్క సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవించుచు మా క్లయింట్లకు విక్రయించుటకు ఖరారుపడి వారి నుండి అడ్వాన్స్ క్రయ ప్రతిఫలమును కూడా తీసుకుని యుండిరి. ప్రస్తుతము మా క్లయింట్లు సదరు వార్లకు బ్యాలెన్స్ క్రయ ప్రతిఫలమును చెల్లించి విక్రయ దస్తావేజును పొందుటకు సిద్ధముగా వుండిరనియు, సదరు క్రయము గురించి ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలు వున్నను, షెడ్యూలు ఆస్తిపై తనఖ, విక్రయ ఎగ్రిమెంటు, లీజు ఇంజక్షన్, జప్తు, జాయింటు భాగలబ్ధి తగాయిదా, మనోవర్తి వగైరా చెల్లదగిన క్లయిములున్నను సదరు ఆక్షేపణలను క్లయిములను ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా వ్రాత పూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా మాకు తెలియపర్చవలెననియు ఆ దర్మిలా వచ్చే క్లయిములు ఆక్షేపణలు మా క్లయింట్లను ఎంత మాత్రము బైండు చేయ జాలవనియు ఇందుమూలముగా అందరికినీ తెలియపర్చడమైనది.

షెడ్యూలు: ఎన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, వీరులపాడు మండలం, అల్లూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరినటువంటిన్ని అల్లూరు గ్రామ డి.నెం. 157/4రు దాఖలా యె.1-74 సెంట్లు స్థిరాస్తి శేరీ మెరక భూమికి హద్దులు: తూర్పు: రోడ్డు; దక్షిణం: నౌలూరి కృష్ణయ్య గారి భూమి; పడమర: నౌలూరి బ్రహ్మయ్య, చింతా తిరుపతి వెంకయ్య గారల భూమి; ఉత్తరం: గద్దెం రవీంద్ర గారి భూమి. యీ నాలుగు హద్దుల మధ్య యె. 1-74 సెంట్లు స్థిరాస్తి శేరి మెరక భూమి, సదరు భూమిపై మాకు గల యీపత్తు యిజమెంటు హక్కులతో సహా.

ఇట్లు

సి.హెచ్. దామోదర రావు, శ్రీమతి పి. రేఖ, జె.వి. శ్రీనివాస్, నందిపాటి విఠల్ కుమార్, వి.యస్.ఎల్. మాధుర్య

న్యాయవాదులు, డో.నెం. 11-11-8, వట్లూరివారి వీధి, విజయవాడ-1 ✆ 9393999545

కొనసాగుతున్న పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలోని సచివాలయాలలో మూడో రోజు శుక్రవారం కూడా పెన్షన్ల పంపిణీ కొనసాగింది. అయితే గత రెండు రోజులుగా అధిక సంఖ్యలో ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేసిన సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మూడో రోజు పరిసర ప్రాంతాలలో ఉంటున్న లబ్ధిదారులు వచ్చి తీసుకొన్నారు.
అలాగే వృద్ధులకు, వికలాంగులకు, బైటకు రాలేని దీర్ఘకాలిక రోగులకు సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు వారిఇంటివద్దకే వెళ్ళి పంపిణీ చేశారుదీనితోపంపిణీ95వరకుజరిగినట్లుసమాచారం!!

మాస్టర్‌పై ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర, కూచిపూడి: మొవ్వ మండలం ఎంపీపీఎస్ పాఠశాల ఆవురుపూడి దళిత వాడలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శితమ్మ నాగరాజుపై అసత్య ఫిర్యాదులు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని,ఇటువంటి కుట్ర పూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కృష్ణాజిల్లా ఏపీటీఎఫ్ 1938 సంఘ నేతలుశుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ గ్రామంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎంతో విశేష సేవలు అందిస్తున్న నాగరాజు పై కుట్రపూరిత ఆరోపణలు చేసిన, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా అధ్యక్షులు కొల్లా శేషగిరి, ప్రధాన కార్యదర్శి బి లంకేష్, గౌరవ అధ్యక్షులు నడకుదిటి రామ బ్రహ్మం, పి.టి.వి.ఎస్.ఆర్.స్వామి,టి.దస్తగిరి, తాతా రేణుకా రావు(అదనపు కార్యదర్శి),వి.శివరామ కృష్ణ ,సంతోష్ కుమార్, సాంబశివ రావు, శాంతి లక్ష్మి,పి.రామ చంద్రరావు,వర ప్రకాష్, తదితరులు ప్రకటించిన ప్రకటన ద్వారా అధికారులను కోరారు.

నీడను ఆశ్రయించిన మూగజీవాలు

విశాలాంధ్ర, కూచిపూడి: రోహిణి కార్తె రాకమునుపే వేస్తున్న విపరీతమైన ఎండ వేడిమికి తట్టుకోలేని మనుషులు ఫ్యాను గాలికి, ఏ.సిలకు అలవాటు పడ్డారు. అయితేమూగజీవాలైనగొర్రెలు మేకలు మండుటెండలో చల్లగానున్న చెట్టు నీడన విశ్రమించాయి. శుక్రవారం ఉదయం 8గంటలనుంచి ఎండ తీవ్రతగా వేస్తూ ఉష్ణోగ్రతలు గంట గంటకు 30 నుంచి అంచలంచలుగా పెరిగి మధ్యాహ్నానికి37, 38 డిగ్రీల వరకు చేరింది. దీంతో ఎండలో సొమ్మసిల్లినఆమూగ జీవాలు మోటార్ షెడ్ సమీపంలో గల వేప చెట్టు నీడను ఆశ్రయించి విశ్రమించాయి. ఈ సంఘటనమొవ్వ గ్రామ పొలిమేరలోని పొలాలలో చోటుచేసుకుంది.

మజ్జిగ పంపిణీ



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్నలో గంపా శివయ్య, భూదేవమ్మ, సాంబయ్య స్మారకార్థం విశ్రాంత రైల్వే ఉద్యోగి గంపా బాబూరావు యాదవ్, ధనలక్ష్మి దంపతులు శుక్రవారం మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ప్రతి వేసవిలో గ్రామంలోని వివిధ కూడళ్లలో ప్రయాణికులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేస్తారు. అందులో భాగంగా స్థానిక చెరువు సెంటర్ లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని బాబురావు యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు యాదవ్ మాట్లాడుతూ, తన తల్లిదండ్రులు, సోదరుడి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో కలిసి మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని పాతపాడు, విజయవాడ నగరంలోని కుందావారి కండ్రిక, గన్నవరం మండలంలోని సూరంపల్లి, ముస్తాబాద, మాదలవారిగూడెం, చనుపల్లివారిగూడెం తదితర గ్రామాలు ప్రధాన కూడలిగా ఉందన్నారు. దీంతో ప్రతిరోజు వందలాది మంది గ్రామానికి వస్తుంటారని, వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామని వివరించారు.

రాష్ట్ర సరిహద్దుల వద్ద నిఘా పరిశీలన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: తెలంగాణా రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీసుశాఖ ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను శుక్రవారం మైలవరం ఏసీపీ ఎస్.మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు రాష్ట్ర సరిహద్దులు దాటకుండా తీసుకోవలసిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు తిరువూరు సీఐ షేక్ అబ్దుల్ నబీ, విస్సన్నపేట ఎస్ఐ జి.రామకృష్ణ ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర-పెడన : పట్టణ వాసవి క్షేత్రము నందు వాసవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరిగి 50 సంవత్సరాలు (స్వర్ణోత్సవం) అయిన సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి క్షేత్రంలో తొలిసారి నిర్వహించిన మహాకుంభాభిషేకం, విగ్రహాల పునః ప్రతిష్ఠ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన సామూహిక మహా కుంభాభిషేకం పూజా కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత దంపతులు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా పద్మ దంపతులు దంపతులు పెడన మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు జల్లూరి రామ్మోహన్ రావు పార్వతీదేవి దంపతులు కప్పలదొడ్డి ఆర్యవైశ్య ప్రముఖులు ఆలపాటి ఆనంద విఠల్ ధనలక్ష్మి దంపతులు, మండవల్లి అమ్మనేశ్వరరావు భవానీ దంపతులచే మహా కుంభాభిషేకం పూజా కార్యక్రమాన్ని ద్వి శతాధిక ప్రతిష్ఠాచార్య స్వర్ణ శ్రీనివాస్ శర్మ, శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు, 25 మంది ఋత్వికులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈరోజు ఉదయం గణపతి పూజ, పంచగవ్యం, గోపూజ, పూర్ణాహుతి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో వేలాది మంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండువుగా నిర్వహించిన ద్వి శతాధిక ప్రతిష్ఠాచార్య స్వర్ణ శ్రీనివాస్ శర్మ, వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు, 25 మంది ఋత్వికులను పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కొల్లిపర వెంకట పూర్ణ ప్రదీప్ గుప్త, చిట్టూరి పశుపతినాథ్ బాబు, కొల్లిపర నరసింహారావు చిలకల శ్రీనివాస్ గుప్తా కార్యదర్శిలు జవ్వాజి నాగు, కోడూరు రమేష్, సమయ మంత్రి కుమార్ ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కార్యవర్గ సభ్యులు బోయినపల్లి శ్యాంప్రసాద్, మాటూరు వెంకటేశ్వరరావు, కొల్లిపర పవన్ కుమార్, మాతా సాయి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాదరావు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగసాయి కృష్ణా జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు చిలకల బాలాజీ గుప్త ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి క్లబ్, వాసవి సేవాదళ్, శ్రీ వాసవి మహిళా మండలి తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంపద సృష్టించే పార్టీలను బలపర్చండి: బాలశౌరి

విశాలాంధ్ర - గుడివాడ : భావితరాలకు అందించవలసిన వనరులను సొంత ప్రయోజనల కోసం ఉపయోగించుకుని యువత జీవితాలను నశం చేసిన వైసిపికి బుద్ధి చెప్పి మనుగడ్డ కోసం సంపదను సృష్టించే జనసేన, టిడిపి, బిజెపిలకు అధికారం ఇస్తే మన దేశం, మన రాష్ట్రం, మన నియోజవర్గం పూర్తిస్థాయిలో ప్రతి యువతకు అందుబాటులోకి వస్తాయని జనసేనా, టిడిపి, బిజెపి ఎన్‌డిఏ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. శుక్రవారం స్థానిక వికెఆర్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీల ఆత్మీయ సమావేశంలో ఏర్పాటు చేసిన సభలో వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ గుడివాడలోని రాజకీయ కోవిందులు పిన్నమనేని కోటేశ్వరరావు, రావి శోభనాద్రిచౌదరి, రావి వెంకటేశ్వరరావులతో తనకు మంచి రాజకీయ సంబధలు ఉన్నాయన్నారు. గుడివాడలో అధికారం పార్టీని తక్కువగా అంచన వేయవద్దన్నారు. పార్టీలో విబేదలు సృష్టించి ఐక్యతను దెబ్బతీసేందుకు వారు అనేక కుట్రలు పన్నుతారని ప్రతి జనసేన, టిడిపి, బిజెపి కర్యకర్త సమన్వయంతో ఐక్యతతో పనిచేస్తే గెలుపు చాల సులువుగా ఉంటుందన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసి 400 కోట్లు రుణాలు మంజూర్ చేయడం వల్ల నేడు అది కార్యరూపం దాల్చి శరవేగం పనులు జరుగుతున్నాయన్నారు. దీని నిర్మాణం వల్ల మన జిల్లాకు వ్యాపారం సంస్థలు పెట్టుబడులు పెట్ట పరిశ్రమలు నెలకోల్పుడం జరుగుంతుందన్నారు. వీటి వల్ల యువతకు ఉద్యోగ ఆవకాశలు ఎక్కువగా వస్తాయన్నారు. గుడివాడ రైల్వే ఫ్లేఓవర్ బిడ్జి నిర్మాణం కోసం ప్రతేకంగా కేంద్ర మంత్రి గడ్కరితో మాట్లాడి 325 కోట్లతో నిధులు విడుదలకు కృషి చేయడం వల్ల నేడు ఫ్లేఓవర్ బిడ్జి పనులు శరవేగం జరుతున్నాయన్నారు. గుడివాడలో రెండు పాఠశాల సిఆర్ఎస్ పండు ద్వారా 2కోట్ల రూపాయిలతో మెడల్ స్కూల్‌గా తయరు చేయాడం జరిగిందన్నారు. కోటిరూపాయిలతో పెద్దఎరికిపాడులో సెంట్రల్ పండు ద్వార కమీనీటి హాల్ నిర్మాణం, అడపా బాబ్జీ పేరు మీదుగా పార్కును నూతన హంగులతో నిర్మాణం చేయాడం జరిగిందన్నారు. కైకాల సత్యనారాయణ కాళామందిరంను అన్ని హంగులతో అధునీకరించడం జరుగుతుందన్నారు. జలజీవన్ మిషన్ ద్వార ప్రతి గ్రామంలో త్రాగునీటి కోరత లేకుండ చేస్తామన్నారు. గుడివాడలో త్రాగునీరు కోరత లేకుండ ఉండేందుకు కేంద్ర నిధులతో ప్రతేకంగా చర్యలు తీసుకుంటమన్నారు. ఎన్‌హెచ్ అధార్టీతో మాట్లాడి కంకిపాడు - గుడివాడల కోసం ప్రతేకం రాహదారిని తక్కువ కిలోమీటర్లు వచ్చేల డిఆర్‌ను చేయిండచం జరగిందన్నారు. నేనే అధికారంలోకి వచ్చిన వెంటనే తొలిసారిగా కంకిపాడు, గుడివాడ నూతన రోడ్డును నిర్మిస్తాన్నారు. ముస్లీం మైనార్టీల కోసం ప్రతేకంగా కోటిరూపాయిలతో షాధిఖాన నిర్మిస్తామన్నారు. తనతో పాటు గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రామును అత్యధిక మేజార్టితో గెలిపించాలన్నారు. టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ ప్రాంతం కొద్దిగా నైన అభివృద్ధి చెందిందంటే అది ఎంపి బాలశౌరి పుణ్యమేన్నారు. మళ్ళి ఎంపిగా బాలశౌరి గెలవడం తధ్యమన్నారు. ఎంపి గెలిచిన వెంటనే గుడివాడ-కంకిపాడురోడ్డును నిర్మించాలని, నియోజకవర్గంలో త్రాగునీటి కోరత లేకండా ఉండేలా చర్యలు, ప్రతేకంగా ఎడుకేషనల్ కోసం ప్రతేక శ్రద్ధ వహించి కళాశాల నిర్మిణం చేయాలని చూచించారు. అనంతరం జనసేన, బిజెపి, టిడిపి అభిమానులు గజమాలతో వల్లభనేని బాలశౌరి, వెనిగండ్ల రాములను గజామాలతో సత్కరించారు. తొలుత బాలశౌరిని స్థానిక ఏఎన్ఆర్ కళాశాల నుండి జనసేన,బిజెపి, టిడిపి నాయకులు పట్టణంలో భారీ ఉరేంగింపుతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, బిజెపి జిల్లా కార్యదర్శి గుత్తికొండ శ్రీరాజబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు దింట్యాల రాంబాబు, గోకవరపు సునీల్, బిజెపి నాయకులు సూరే గాంధీ, అంగడాల సతీష్, శలంకాయంల లీలాకుమారి, వల్లపర్ల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పాలంకి సారధి, వేమూరి త్రినాద్,మజ్జి శ్రీనివాసరావు, కొదమల గంగాధర్, శ్రీనివాసరావు, ఇమ్మిడిశెట్టి భాను, బుల్లా కింగ్, గద్దం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ బుకింగ్ కౌంటర్లలో క్యూఆర్ కోడ్ సౌకర్యం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): విజయవాడ డివిజన్లో నగదు రహిత లావాదేవీల ద్వారా యు టి ఎస్ (జనరల్ బుకింగ్) కౌంటర్ల ద్వారా అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్‌ల కొనుగోలు ప్రస్తుతం క్యూ ఆర్ కోడ్ సదుపాయంతో మరింత సులభతరం చేశారు ముందుగా డివిజన్‌లోని విజయవాడ, ఏలూరు, తెనాలి రాజమండ్రి రైల్వే స్టేషన్లలో 19 కౌంటర్లలో ఈ సదుపాయం ప్రవేశపెట్టారు, డిజిటల్ నగదు రహిత లావాదేవీలకు పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తూ, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ద్రవ్య లావాదేవీలలో సౌలభ్యాన్ని సులభతరం చేయడానికి ఇటీవల జనరల్ కౌంటర్లలో (అన్ రిజర్వ్ టిక్కెట్లు) %ఖు=% (త్వరిత ప్రతిస్పందన) కోడ్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. నగదు రహిత లావాదేవీలను మరింతగా ప్రోత్సహించేందుకు జనరల్ బుకింగ్ కౌంటర్లలో డిజిటల్ చెల్లింపులను పెంచడానికి, టిక్కెట్ల కొనుగోలు కోసం %ఖు=% (క్విక్ రెస్పాన్స్) కోడ్ ద్వారా టిక్కెట్ ఛార్జీని చెల్లించే అదనపు సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. టిక్కెట్‌ను కొనుగోలు చేసేటప్పుడు ప్రయాణికులు డబ్బులు లేకుండా ఈ క్యూఆర్ ద్వారా టిక్కెట్టు పొందవచ్చు జనరల్ కౌంటర్లలో ఈ క్యూఆర్ ఆధారిత సౌకర్యాన్ని ప్రవేశపెట్టడం కోసం, టికెట్ జారీ చేసే క్లర్క్ నమోదు చేసిన ముఖ్యమైన వివరాలను ప్రదర్శించడానికి టిక్కెట్ విండో వెలుపల ఉన్న ముఖ్యమైన స్టేషన్‌లలోని జనరల్ బుకింగ్ కౌంటర్‌లలో ఫేర్ రిపీటర్‌లు ఏర్పాటు చేశారు ఈ వివరాలను మరింత ఖచ్చితత్వం పారదర్శకత కోసం టికెట్ కొనుగోలు చేసే ప్రయాణీకుడు తనిఖీ చేయవచ్చు. వివరాలు సాధారణంగా స్టేషన్ నుండి స్టేషన్, తరగతి, పెద్దలు/పిల్లల సంఖ్య, ఛార్జీలు మొదలైనవి ఉంటాయి. దీనితో పాటు, ఇప్పుడు, ఛార్జీని లెక్కించిన తర్వాత రూపొందించబడిన క్విక్ రెస్పాన్స్ (%ఖు=%) కోడ్ ఫేర్ రిపీటర్‌లలో ప్రదర్శించబడుతుందిమొబైల్ ఫోన్‌లో ఉన్న పేమెంట్ యాప్‌ల ద్వారా ప్రయాణీకులు దీనిని స్కాన్ చేయవచ్చు. మొత్తం రసీదుని నిర్ధారించిన తర్వాత, టికెట్ జనరేట్ చేయబడుతుంది మరియు ప్రయాణీకుడికి జారీ చేయబడుతుంది.ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ ??సీనియర్ డీసీఎం వావిలపల్లి రాంబాబు మాట్లాడుతూతొలిదశలో 4 ప్రధాన స్టేషన్లలో జనరల్ కౌంటర్ల వద్ద ఈ క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ప్రారంభించామని, క్రమంగా డివిజన్‌లోని అన్ని ప్రధాన స్టేషన్లలో ఈ సౌకర్యాన్ని విస్తరింపజేస్తామని తెలిపారు. కొత్తగా రూపొందించిన క్యూ ఆర్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ మాట్లాడుతూ ప్రయాణీకులు తమ టిక్కెట్లను జనరల్ కౌంటర్లలో కొనుగోలు చేయడానికి మరొక డిజిటల్ చెల్లింపు ఎంపికను ప్రవేశపెట్టినందుకు వాణిజ్య సాంకేతిక సిబ్బంది కృషిని అభినందించారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర- గుడ్లవల్లేరు: భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు మండలంలోని వాడ వాడలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక అంబేద్కర్ నగర్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మండలంలోని దళిత నాయకులు, గుడ్లవల్లేరు గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, వెనిగండ్ల నాగేశ్వరరావు చౌదరి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ సంధర్భంగా బాపయ్య చౌదరి మాట్లాడుతూ భారత మాజీ ఉపప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా, దేశ అభివృద్ధి ప్రధాతగా బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయమన్నారు. మొదటిసారి అంటరానితనం, అణచివేతలకు గురైన దళితుల పక్షాన నిలబడి కుల వివక్షపై ఆగ్రహించిన తొలి నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అలాగే పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన కోసం పోరాడిన గొప్ప దళిత నాయకుడి జీవితం నుండి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని, 1940లలో 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్'ని స్థాపించి,1936 నుండి 1986 వరకు 50 ఏళ్లపాటు నిరంతరాయంగా పార్లమెంటేరియన్గా ప్రపంచ రికార్డును నెలకొల్పి బీహార్ రాష్ట్రం నుండి పార్లమెంటు సభ్యునిగా దేశానికి సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ నడిచిన బాట, ఆయన అనుసరించిన ఆదర్శాలు, ఆయన చూపిన సంస్కరణ మార్గాలను గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేదుర్తిపాటి పందు మాదిగ, కాటూరి మేర్సీ మాదిగ, రాయల్ ప్రభాకర్ మాదిగ, బుల్లాకింగ్ త్యాగరాజు మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

దళితులను మోసగించిన జగన్

విశాలాంధ్ర- కంచికచర్ల: దుష్ట రాక్షస పాలన ను అరికట్టేందుకు తెలుగు తమ్ముళ్లు అందరు సమయత్త%శీ% కావాలని తెదేపా నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యం లో స్థానిక అరుంధతి కాలనీ నందు తెదేపా నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా, జనసేన నాయకులు కాలనీ నందు ప్రతి ఇంటికి తిరిగి టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి నటువంటి సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ దళితుల ఓట్లతో దండుకొని సీఎం పీఠాన్ని అధిరోహించిన ఈజగన్ రెడ్డి దళితులకు వరగ పెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు ఎన్నో వేల కోట్ల సబ్సిడీ రుణాల అందించడం జరిగిందన్నారు. నేడు ఈ వైసీపీ ప్రభుత్వం హయాంలో కార్పొరేషన్ల ను నిర్వీర్యంచేసి నా ఎస్సీ, నా ఎస్టి,నా బిసి అంటే సరిపోతుందా జగన్ రెడ్డి అని నాయకులు ప్రశ్నించారు.రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా,మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు కావాలన్నా మన రాష్ట్రానికి రాజధాని కావాలన్నా నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న, రేపుజరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి నందిగామ నియోజకవర్గఉమ్మడి అభ్యర్థిని తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి (చిన్ని) లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శేషంకనకరత్నం, గూడవల్లి గణేష,నగరికంటి ఏసోబు, శేషం రమేష్,, మంద బాబు, గొర్రెపాటి గాంధీ, మాడుగుల నాగేశ్వరరావు, జనసేన నాయకులు చంటి,తెదేపా నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అలరించిన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ 26వ వార్షికోత్సవ వేడుకలు నేటి సాయంత్రం జరిగాయి. ఈ కార్యక్రమానికి రాజీవ్ గాంధీ యూనివర్సిటీఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ,నూజివీడు, డైరెక్టర్ అండ్ ప్రొఫెసర్ ఎం.చంద్ర శేఖర్ ముఖ్య అతిధి గా విచ్చేశారు. కళాశాల విద్యార్థిని బి.కల్యాణి స్వాగత నృత్యం ద్వారా అతిథులకు ఆహ్వానం పలికారు. కళాశాల గీతాన్ని విద్యార్థినులు కాత్యాయిని, షణ్ముఖ ప్రియ లు ఆలపించారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైనది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.బుర్రా కరుణ కుమార్ అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేసి, కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. అకడమిక్ టాపర్ గా నిలిచిన ఇ.ఇ.ఇ. విభాగం విద్యార్థిని అప్పినీడి తేజశ్రీ సహచర విద్యార్థులకు కళాశాలలో తనకు కలిగిన ఆనందానుభూతులను, అనుభవాలను వివరించారు. ముఖ్య అతిధి ప్రొఫెసర్ ఎం.చంద్ర శేఖర్ తన ప్రసంగంలో 25 సంవత్సరాలు చరిత్ర కలిగిన శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో ఉన్నత విద్యను అభ్యసించడం అదృష్టమని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యామండలి సాంకేతిక విద్యను పర్యవేక్షిస్తుందని ప్రస్తుతం ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి శాతం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి నిత్య కృషీవలుడుగా ఉంటూ కొత్త సాంకేతికపట్ల అభిరుచి కలిగి ఉండడం విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు, విజయానికి నాంది పలుకుతుందని ఉద్బోధ చేశారు. విజయం యొక్క నిర్వచనం వ్యక్తి గతంగా మారవచ్చుననీ తదనుగుణముగా ప్రణాళికలను సిద్ధం చేసుకుని క్రమశిక్షణాయుత విద్యా విధానాన్ని అవలంబించాలని కోరారు. సాంకేతిక విద్య తో పాటు విద్యార్థి సరియైన నిర్ణయాలు తీసుకొనుటకు ప్రాథమిక నైపుణ్యాలను, తార్కిక నైపుణ్యాలను కలిగి ఉండటంతో పాటు ఆంగ్ల భాష నైపుణ్యం పై పట్టు సాధించాలని తద్వారా సాంకేతిక విద్యను అభ్యసించిన ఫలితం త్వరిత గతిన పొందవచ్చునని అనుభవపూర్వకంగా తెలియజేశారు. విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా మనగలగాలంటే త్యాగనిరతిని కలిగి, సద్భావనతో, విధేయతలతో విద్యనభ్యసించి గురువుల పట్ల, కళాశాల యందు, తల్లిదండ్రుల యెడల కృతజ్ఞత కలిగి ఉండాలని హితవు పలికారు. సి.ఎస్.ఇ విభాగానికి చెందిన శ్రీ రమణి యజమానం కిదంబి కి బెస్ట్ ఔట్ గోయింగ్ స్టూడెంట్ గా శ్రీ వల్లభనేని కృష్ణ కుటుంబ రావు స్మారక బంగారు పతక పురస్కారాన్ని, పది వేల రూపాయల నగదును మరియు సర్టిఫికెట్ లను ముఖ్య అతిధి చేతులమీదుగా అందజేసారు. తదుపరి ముఖ్య అతిధి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు విభాగాల వారీగా బంగారు పతకాలను, నగదు బహుమతులు మరియు మెరిట్ సర్టిఫికెట్ లను అందజేశారు. శ్రీమతి చుండ్రు అన్నపూర్ణమ్మ అండ్ శ్రీ సత్తిరాజు స్మారక బంగారు పతకాన్ని ఎం.బి.ఏ. కోర్సు టాపర్ గా నిలిచిన మట్టా నాగ ప్రియ అందుకుంది. అలాగే గేట్ టాపర్ గా నిలిచిన గోళ్ళ బాల శంకరు కు వాసిరెడ్డి రంజిత్ స్మారక పురస్కారాన్ని, బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ మాన్ గా సైయ్యద్ బాజీ కు శ్రీ వల్లూరుపల్లి సీతాపతి స్మారక బంగారు పతకాన్ని, బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ ఉమాన్ గా చెన్నుపాటి సుష్మ కు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ బంగారు పతకాన్ని అందజేశారు. శ్రీ జొన్నాదుల రామకృష్ణ స్మారక బంగారు పతకాన్ని రెండవ సంవత్సర విద్యార్థి గుంటుపల్లి వెంకట సాయి జోష్ణవి, శ్రీ కన్నెగంటి వేంకటేశ్వర రావు అండ్ శ్రీమతి పుష్పవతి స్మారక మెరిట్ కం మీన్స్ పురస్కారాన్ని, రూ.40,000 రుపాలయల నగదును కాకర్ల సంధ్య అందుకున్నారు. అదే విధంగా పి.హెచ్.డి. పట్టా పొందిన 19 మంది కళాశాల అధ్యాపకులను యాజమాన్యం నగదు బహుమతులతో ప్రోత్సహించింది. సాంకేతిక పై విశేష కృషి చేస్తునందుకు, ప్రతిష్ఠాత్మక ఐ.ఎస్.టి.ఇ గుర్తింపు చే ఆంధ్ర ప్రదేశ్ లో బెస్ట్ మెకానికల్ టీచర్ %--% 2022 అవార్డు పొందిన కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.కరుణ కుమార్ ను, ఐ.ఎస్.టి.ఇ. చే ఆంధ్రప్రదేశ్ లో ఐడియల్ స్టూడెంట్ ఆఫ్ టాలెంట్ అండ్ ఎక్సలెన్స్ - 2022 పురస్కారం పొందిన సిరాజున్నీస లను ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం జ్ఞాపికతో సన్మానించారు. గత 25 సంవత్సరాలుగా ఎస్.ఆర్.జి.ఇ.సి.కు వడ్రంగి సేవలు అందించిన యు.హరిప్రసాద్ గారికి కళాశాల సిల్వర్ జూబ్లీ జ్ఞాపికను, నగదు బహుమతిని అందించారు. ముఖ్యంగా కళాశాల మహిళా అధ్యాపకులచే స్త్రీ స్వభావ శక్తి పై నిర్వహించిన నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. కళాశాల అధ్యాపకులు ఆలపించిన పాటలు, నృత్యాలు, సందేశాత్మక లఘు నాటికలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు, గీతాలాపన అబ్బుర పరిచాయి. కళాశాల ప్రాంగణం విద్యార్థుల కేరింతలతో, కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్, కో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్, ప్రమోటర్ సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్స్, యాజమాన్య సలహాదారులు, డైరెక్టర్స్ , వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): అసాంఘిక శక్తులు పై ఉక్కుపాదం మోపి శాంతి భద్రతల పరిరక్షించే దిశగా పోలీస విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని డీసీపీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. శుక్రవారం విజయవాడ సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన కేసులు దర్యాప్తు, వివిధ క్రైం రికార్డులను పరిశీలించారు. స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. చెడు అలవాట్లు కలిగిన వారి పై గట్టి నిఘా ఉంచాలన్నారు.గంజాయి అక్రమ రవాణా, సేవించే యువకులపై నిఘా పెట్టాలన్నారు. మత్తుపదార్థాలు లేకుండా కట్టడి చేయాలన్నారు. గంజాయి రహిత ఎన్టీఆర్ జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అనంతరం స్టేషన్‌లోని బాధితులతో మాట్లాడి చట్టపరిధిలో సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సీఐ వి.దుర్గారావు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

వల్లభనేని బాలశౌరికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - గుడివాడ : ఎన్‌డియే కూటమి అభ్యర్థి వల్లభనే బాలశౌరికి శుక్రవారం పట్టణంలో భారీగా స్వాగతం పలికారు. స్థానిక ఏఎన్‌ఆర్ కళాశాల వద్ద నుండి జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు వేమూరి త్రినాద్,మజ్జి శ్రీనివాసరావు, కొదమల గంగాధర్, శ్రీనివాసరావు, ఇమ్మిడిశెట్టి భాను, బుల్లా కింగ్, గద్దం శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర నాయకుడు రామినేని వెంకటకృష్ణ, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, జిల్లా కార్యదర్శి అంగడాల సతీష్, జిల్లా నాయకులు సూరే గాంధీ, వల్లపర్ల వెంకటేశ్వరరావు, శలంకాయల లీలాకుమారి, టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి పార్లమెంట్ కుటమి అభ్యర్థి వల్లభనేని బాలశౌరిని పట్టణంలో భారీ ఉరేంగింపుతో ఏలూరురోడ్డులోని వికెఆర్, వియన్‌బి కళాశాల వరకు ర్యాలీ తీసుకు వెళ్ళేరు.

వైభవంగా శివలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు లో సదాశివలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని వేకనూరులో కృష్ణానదీతీర గ్రామస్థుల ఆర్థిక సహకారంతో ఆ గ్రామానికి చెందిన యర్రంశెట్టి రామాంజనేయులు నిర్మించిన సదాశివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవంలో సదాశివలింగం, మహానంది విగ్రహాలను యర్రంశెట్టి బసవయ్య, పద్మావతి దంపతులు ప్రతిష్ఠించగా ఋత్వికులు శాంతి హోమం, ప్రతిష్ఠ మహోత్సవ పూజలను వేదమంత్రోచ్ఛారణల నడుమ పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవానికి దివిసీమ నుండే కాక పలు ప్రాంతాల నుండి భక్తులు తెరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

22న అరుణాచలంకు ప్రత్యేక సర్వీసు

విశాలాంధ్ర అవనిగడ్డ : ప్రతి నెల పౌర్ణమికి ప్రయాణికుల ఆదరణతో అరుణాచలం గిరి ప్రదక్షణ కోసం ప్రత్యేక ఆర్టీసి సర్వీసును నడుపుతున్నట్లు ఆర్.టి.సి డి.ఎం కె హనుమంతురావు చెప్పారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ , రేపల్లె, బాపట్ల, కాణిపాకం, అర్ధవీడు, సిరిపురం మీదుగా అరుణాచలం వెళ్ళేందుకు ఈ నెల 22 వ తేది సోమవారం సాయంత్రం 5 గంటలకు అవనిగడ్డ డిపో నుండి బస్సు బయలుదేరుతుందన్నారు. 23 వ తేది పౌర్ణమి రోజున దైవదర్శనం, అరుణాచల గిరి ప్రదక్షణ అనంతరం కంచి, విష్ణుకంచి, కామాక్షమ్మ గుడి, బంగారుబల్లి, తిరుతుని, శ్రీకాళహస్తిని దర్శించుకుని 25 వ తేది గురువారం ఉదయం అవనిగడ్డకు చేరుకుంటుందని సీట్లు కావాల్సివారు త్వరగా రిజర్వేషన్ చేయించుకోవాలని, రానూ పోనూ చార్జీలు ఒకొక్కరికి 3 వేల రూపాయలు మాత్రమేనని, టిక్కెట్లు ఆన్‌లైన్ ద్వారా కానీ, ఎటిబి ఎజెంట్ల వద్ద కానీ, రిజర్వేషన్ కౌంటర్ వద్ద కానీ పొందవచ్చని మరిన్ని వివరాలకు 7032335079 ను సంప్రదించాలన్నారు.

ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర అవనిగడ్డ : రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు. రంజాన్ పర్వదినాల్లో భాగంగా ఆఖరి శుక్రవారం కావడంతో మధ్యాహ్నాం జమీయా మసీదు వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. జమీయా మసీదు ఇమామ్ ఎం.డి షహ్జాద్ , ప్రసిడెంట్ అబ్దుర్ రెహమాన్, కమ్యూనిటీ మెంబర్స్ పాల్గొనగా రంజాన్ యొక్క విశిష్ఠతను ఇమామ్ తెలియచేశారు. రంజాన్‌మాసంలో ముస్లీం సోదరులు ఆచరించాల్సిన విధి విధాలను కూడా సూచించారు.

జీ తెలుగులో టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ సందడి చేసిన ఫ్యామిలీ స్టార్ తో ఉగాది

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట: జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్ తో ఉగాది ఉమ్మడి కుటుంబం ఈ నెల 7వ తేదీనసాయంత్రం 6 గంటలకు, మీజీ తెలుగులో ప్రసారమవుతున్న దని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండకోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందనన్నారు. సరదాలతో సంబరంగాసాగే ఈ కార్యక్రమంలో విజయ్ తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ ను ప్రదర్శించారు. జీతెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో తదనంతరం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాలని మీరూ తప్పక వీక్షించాలన్నారు.

యువతకు జగ్జీవన్‌రాం ఆదర్శం

విశాలాంధ్ర - ఘంటసాల : జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ధీన జనుల బాంధవుడు, సామాజిక విప్లవ యోధుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి దళిత ఉపప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఘంటసాల పెద్దగూడెంలో జైజీవన్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దగూడెం లోని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి గ్రామ పెద్దలు పాల సోమేశ్వరరావు, దిరిశం పిచ్చేశ్వరరావు, బాలకోటయ్య, కొడాలి పోతురాజు, అమ్మానాన్న ట్రస్టు డైరెక్టర్ కొడాలి భక్త విజయంలు పూలమాలలు వేసి నివాళులర్పించగా అలాగే జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి వైఎస్సార్సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి భక్తపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం స్వీట్లు పంపిణీ చేసి 200 మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిరిశం మహాలక్ష్మణుడు, సీతయ్య, కొడాలి గంగాధరరావు, అమ్మ నాన్న ట్రస్టు డైరెక్టర్ కొడాలి భక్త విజయం, మట్టా బాలకృష్ణ, జై జీవన్ యూత్ సభ్యులు దిరిశం విజయరాజు, కాపూరి జయరాజు, మట్టా రామకృష్ణ, కొల్లూరి ఆదిశేషు, దిరిశం రవిబాబు తదితరులు పాల్గొన్నారు.